తాగునీటి సమస్య లేకుండా చూడాలి

పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి

గద్వాల టౌన్, మార్చి 9 : పెరు గతున్న పట్ట ణానికి అను గుణంగా తాగునీటి అవసరం పెరు గతుంది, ఇది దృష్టిలో పెట్టుకుని భవి ష్య త్తులో తాగు నీటి సమస్య ఉండొద్దన్నదే తన లక్ష్యమని ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్‌రెడ్డి అన్నారు. అమృత్ స్కీంలో భాగంగా మున్సిపాలిటీ పరిధిలోని నది అగ్ర హారం వద్ద ఉన్న ప్రస్తుత రెండు ఎమ్మెల్టీ నీటి శుద్ధి కేంద్రం సామర్థ్యాన్ని ఐదు ఎమ్మెల్టీలను పెంచేందుకు నిధులు విడుదల య్యాయి. ఈ మేరకు ఆదివారం ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధిలో రాజీపడే ప్రసక్తే లేదన్నారు. నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్‌చైర్మన్ బాబర్, నాయకులు నాగిరెడ్డి, నరహరి, శ్రీనివాసులు, దౌలు, నరహరి గౌడ్, కృష్ణారెడ్డి, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

రఘురామారావును పరామర్శిస్తున్న మాజీ మంత్రి

రేవల్లి, మార్చి 9 : మండలంలోని కేశంపేట గ్రామానికి చెందిన బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రఘురామారావు అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని ఓమిని దవాఖాన (కూకట్‌పల్లి) లో చికిత్స పొందుతున్నారు. విషయం తెలిసిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి ఆదివారం ఆయనను దవాఖానలో పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. మెరుగైన వైద్యం అందించాలి వైద్యులకు సూచించారు.

గోపాల్‌పేటలో..

గోపాల్‌పేట, మార్చి 9 : మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు బాలరాజు తల్లి బాలమ్మ(70) మృతి చెందగా, ఆదివారం రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జిల్లెల చిన్నారెడ్డి బాలరాజును పరామర్శించారు. బాలమ్మ మృతి పట్ల తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఆయన వెంట మాజీ ఎంపీటీసీ శేఖర్ సాగర్ తదితరులు ఉన్నారు.

రైతులను రుణ విముక్తులను చేయాలి



శాంతినగర్‌లో నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు

వడ్డేపల్లి, మార్చి 9 : ఎన్డీఏ కేంద్ర ప్రభుత్వం ఎంఎస్‌పీ చట్టం, రుణ విముక్తితో పాటు రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. గోపాల్ అన్నారు. ఆదివారం కిసాన్ మోర్చా జాతీయ కమిటీ పిలుపులో భాగంగా శాంతినగర్‌లోని అంబేద్కర్ చౌరస్తాలో నిరసన నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం రైతాంగానికి ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని, నూతన జాతీయ మార్కెటింగ్ విధానాన్ని రద్దుచేయాలని, మూడు వ్యవసాయ చట్టాలను మళ్లీ అమలుల్లోకి తీసుకొచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తుందన్నారు. జన సమితి నియోజకవర్గ ఇన్‌చార్జి రామ్మోహన్ మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం రైతుల సమస్యలను విస్మరిస్తుందని, గట్టు ఎత్తి పోతల పథకానికి నిధులు కేటాయించి పనులు చేయాలని, జూరాల ప్రాజెక్టులో పూడిక తీసివేయాలని, ఆర్డీఎస్ 15.9 టీఎంసీలు వాటా చివరి ఆయకట్టుకు నీళ్లు పారించాన్నారు. కార్యక్రమంలో తెలంగాణ జన సమితి నియోజకవర్గ ఇన్‌చార్జి రామ్మోహన్, లింగేశ్వర్ రెడ్డి, రామకృష్ణ, తిక్కన్న, మద్దిలేటి, గోపాల్, సుదర్శన్, హలీబాబు తదితరులు పాల్గొన్నారు.

టీఎన్జీవో భవనంలో పుస్తకావిష్కరణ

పుస్తకావిష్కరణ గావిస్తున్న సభ్యులు

వనపర్తి టౌన్, మార్చి 9 : జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో భవనంలో రిటైర్డ్ ఉపాధ్యాయులు అక్కల బాబుగౌడ్ రచించిన విముక్తి పుస్తకాన్ని ఆదివారం ఆవిష్కరించారు. పుస్తకావిష్కరణకు డాక్టర్ మురళీధర్, ప్రజాకవి జనజ్వాలలు హాజరై ఆవిష్కరణ గావించారు. ముందుగా అంబేద్కర్, జ్యోతిబాపూలే చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. నేటి సమాజంలో జరుగుతున్న వివక్షను, సమాజ స్థితిగతులను కళ్లకు కట్టినట్లు పుస్తకంలో తన రచనలతో అందించారని పేర్కొన్నారు. పుస్తకావిష్కరణలో ఇతర కుల సంఘాలు, ప్రజా సంఘాల నేతలు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

SSC మెమో పోయినది

సమస్త ప్రజానీకానికి తెలియజేయడం ఏమనగా, నేను అనగా జి.ఉషారాణి తండ్రి జి. వెంకట్రాములు, వయస్సు 27 సంవత్సరాలు, వృత్తి : గృహిణి, నివాసం ఇం.నెం.3-84, U.P.S. స్కూల్ దగ్గర, బంగిదొడ్డి గ్రామం, అయిజ మండలం, జోగులాంబ గద్వాల జిల్లా. తేది: 15-02-2025 బంగిదొడ్డి నుండి మల్దకల్‌కు ఆర్.టి.సి. బస్సులో ప్రయాణం చేయు క్రమంలో నా యొక్క SSC ఒరిజినల్ మెమో నెం.1340104604 పోయినది. ఎవరికైనా దొరికితే సంప్రదించాల్సిన సెల్ నెంబర్.
8790906903

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన లితీలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములలో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

శిథిలావస్థలో వాటర్‌ట్యాంక్

- ఆందోళనలో స్థానికులు
- పట్టించుకొని అధికారులు

శిథిలావస్థకు చేరిన వాటర్ ట్యాంక్

అలంపూర్, మార్చి 9: అలంపూర్ చౌరస్తాలో 25ఏళ్ల కింద నిర్మించిన వాటర్‌నీటి ట్యాంక్ శిథిలావస్థకు చేరుకున్నది. కలుగోట్ల రక్షిత మంచినీటి పథకం ప్రారంభంలో రాయచూరు రోడ్డు వైపు సుమారు 25ఏళ్ల కింద నిర్మించిన ట్యాంక్ మరమ్మతుకు నోచుకోక శిథిలావస్థకు చేరింది. సంపు నుంచి ట్యాంక్‌లోకి నీటినిపైకి ఎక్కించడంతో ట్యాంక్ కూలి పోతుందనే ఉద్దేశంతో సంపునుంచి నీటిని నేరుగా నల్లాలకు పంపింగ్ చేస్తున్నట్లు వాటర్‌మెన్ శేషన్న తెలిపారు. దీంతో కుళాయిల వద్ద సరైనా మోతాదులో నీటి సరఫరా కాక ప్రజలు తాగు నీటికోసం గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడింది. అంతేకాకుండా అలంపూర్ రోడ్డువైపు సమీప కాలనీవాసులకు తగినంత నీటి సరఫరా కావడం లేదనే ఆరోపిస్తున్నారు. జనాభాకు తగ్గ నీటి సరఫరా చేయాలని, గ్రామ పంచాయతీ స్థలంలో నూతనంగా 90వేల లీటర్ల నీటి ట్యాంక్ ఏర్పాటు చేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. ఈ విషయంపై స్థానిక ఎమ్మెల్యే, సంబంధిత అధికారులు ఆలోచించాల్సినా అవసరం ఎంతైనా ఉంది.

ఆస్తిపన్ను వసూలు వేగవంతం

పన్నులు వసూలు చేస్తున్న మున్సిపల్ ఆర్ఐ, బిల్ కలెక్టర్లు

అయిజ, మార్చి 9 : పట్టణంలో ఆస్తిపన్నులను మున్సిపల్ అధికారులు వేగవంతంగా వసూలు చేస్తున్నారు. కమిషనర్ సీహెచ్ సైదయ్య ఆదేశాల మేరకు బిల్ కలెక్టర్లు ఇంటింటికీ తిరిగి పన్ను వసూలు చేస్తున్నారు. ఈనెల చివరి నాటికి వందశాతం పన్ను వసూలు చేయాలనే లక్ష్యంతో మున్సిపల్ అధికారులు ముందుకెళ్తున్నారు. పెండింగ్ పన్నులతోపాటు ఏరియర్స్ ఆస్తిపన్నులు చెల్లించాలని ప్రజలకు సూచిస్తున్నారు. ఆదివారం పట్టణంతోపాటు మున్సిపాలిటీ పరిధిలోని తుపత్రాల, పర్దిపురం గ్రామాల్లో ఆస్తిపన్ను వసూలు చేశారు. కార్యక్రమంలో బిల్ కలెక్టర్లు అడివన్న, ఆంజనేయులు, నరేశ్, వీరేశ్, గిరి మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

వర్గీకరణ చట్టం అమలు తర్వాతనే

ఫలితాలు విడుదల చేయాలి

- ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షుడు యేసు మాదిగ
- అంతర్రాష్ట్ర రహదారిపై రాస్తారోకో

బలిగేర స్టేజీ వద్ద రాస్తారోకో నిర్వహిస్తున్న నాయకులు

గట్టు, మార్చి 9 : ఏబీసీడీ వర్గీకరణ చట్టం అమలు తరువాతనే గ్రూపు-1, గ్రూపు-2, గ్రూపు-3 ఫలితాలు విడుదల చేయాలని ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షుడు ఏసు మాదిగ కోరారు. ఫలితాలు విడుదల చేస్తామని ప్రభుత్వం ప్రకటన చేయడాన్ని నిరసిస్తూ ఎమ్మార్పీఎస్ నాయకులు ఆదివారం రాయచూర్-కర్నూలు అంతర్రాష్ట్ర రహదారిపై బలిగేర స్టేజీ వద్ద రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా ఏసు మాట్లాడుతూ వర్గీకరణపై సుప్రీం కోర్టు అనుకూల తీర్పును అందరికంటే ముందుగా స్వాగతించిన సీఎం రేవంత్ రెడ్డి ఇప్పుడు గ్రూపుల ఫలితాలు విడుదల చేయడం మాదిగ ఉపకులాల నిరుద్యోగులకు అన్యాయం చేయడమేనని విమర్శించారు. ఈ విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం పునరాలోచించాలని కోరారు. కాగా విషయం తెలుసుకున్న పోలీసులు రాస్తారోకో జరుగుతున్న ప్రాంతానికి చేరుకొని నాయకులను అదుపులోకి తీసుకున్నారు. కార్యక్రమంలో నాయకులు డేవిడ్ మాదిగ, ఎంజీ నర్సింహులు, ఆనంద్, సంతోష్, భీమయ్య, వెంకట్ పాల్గొన్నారు.

చదువుతోనే సమాజంలో మార్పు సాధ్యం

మాట్లాడుతున్న బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు నర్సింహులుగౌడ్

అమరచింత, మార్చి 9 : నేటి తరం మహిళలు ఉన్నతంగా చదువుకొని ఉన్నత స్థాయిలో రాణిస్తేనే సమాజంలో మార్పు సాధ్యమవుతుందని మహిళా సంఘం రాష్ట్ర నాయకురాలు సామాజిక వేత్త శ్యామల, మాజీ కౌన్సిలర్ మంగ లావణ్య, వివేక్ స్వచ్ఛంద సంస్థ ప్రధాన కార్యదర్శి లక్ష్మి, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు నర్సింహులుగౌడ్ పేర్కొన్నారు. ఆదివారం పట్టణంలోని పద్మశాలి ఫంక్షన్‌హాల్లో వివేక్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించి మహిళ చేనేత కార్మికులను, గీతకార్మికులను పూలమాల శాలువాతో సన్మానించి మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ శంకరమ్మ, అంగన్‌వాడీ టీచర్లు నాగేంద్రమ్మ, చేనేత కార్మికులు మణెమ్మ, ఆశ వర్కర్లు సుధారాణి పాల్గొన్నారు. అలాగే ఆత్మకూర్ పట్టణంలో ఐద్వా మహిళా సంఘం ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్షురాలు సాయిలీల ఉన్నారు.

పూర్వ విద్యార్థుల

ఆత్మీయ సమ్మేళనం

ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

పాన్‌గల్, మార్చి 9 : మండల కేంద్రంలోని బాలుర ఉన్నతపాఠశాలలో 2006-07 బ్యాచ్ పదో తరగతి చదువుకున్న పూర్వవిద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో జరిగిన గత అనుభవాలను గుర్తు తెచ్చుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులను శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కొండారెడ్డి, సుధీర్‌రెడ్డి, మధుసూదన్‌రావు, గౌస్, ఉమాదేవి, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా పురుషుల హాకీ జట్టుకు ఎంపికైన క్రీడాకారులు

ఉమ్మడి జిల్లా

సీనియర్ హాకీ పురుషుల జట్టు ఎంపికలు

వనపర్తి టౌన్, మార్చి 9 : జిల్లా కేంద్రంలోని డాక్టర్ బాలకృష్ణయ్య క్రీడా ప్రాంగణంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా స్థాయి సీనియర్ హాకీ పురుషుల జట్టు ఎంపికలు ఆదివారం నిర్వహించారు. ఈ ఎంపికలకు వనపర్తి జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి సుధీర్‌కుమార్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఎంపికలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రస్థాయి సీనియర్ హాకీ టోర్నమెంట్‌లో విజేతలుగా నిలవాలని ఆకాంక్షించారు. అదేవిధంగా హాకీ తెలంగాణ రాష్ట్ర జాయింట్ కార్యదర్శి, వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి కుమార్ మాట్లాడుతూ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా సీనియర్ హాకీ పురుషుల జట్టును ఎంపికలు చేశారని తెలిపారు. ఎంపిక వారిని క్రీడాకారులను సోమవారం నుంచి క్యాంపు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. క్యాంపు పూర్తయిన తర్వాల ఈ నెల 17 నుండి 18వ తేది వరకు కరీంనగర్ జిల్లా హుజురాబాద్‌లో నిర్వహించే తెలంగాణ రాష్ట్ర స్థాయి పురుషుల హాకీ టోర్నమెంట్‌లో పాల్గొంటారని చెప్పారు. ఈ కార్యక్రమంలో హాకీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పి.మన్నెం యాదవ్, కోశాధికారి ఎస్.నిరంజన్ గౌడ్, సీనియర్ క్రీడాకారులు ఎం.డి వాహిద్, దయానంద్ క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

తైక్వాండో బెల్ట్‌లు అందజేత

తైక్వాండో బెల్ట్‌లను అందుకున్న విద్యార్థులతో మాస్టర్ శ్రీహరి

ధరూరు, మార్చి 9 : విద్యార్థులు కరాటే విద్యను ఆత్మరక్షణకే కాకుండ, భవిష్యత్‌లో విద్యాపరంగా రాణించడానికి చక్కని వేదికగా భావించాలని తైక్వాండో మార్షల్ ఆర్ట్స్ బోర్డు స్టేట్ జనరల్ సెక్రటరీ, ఇంటర్నేషనల్ రెఫరీ మాస్టర్ శ్రీహరి అన్నారు. అదివారం మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తైక్వాండో కోచ్ రషీద్ ఆధ్వర్యంలో జరిగిన బెల్ట్ టెస్ట్ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన టెకిట్స్, తాయిక్వాండో విన్యాసాలను ఆయన పరిశీలించి ప్రతిభ ఆధారంగా వారికి బెల్ట్‌లను ప్రదానం చేశారు. కార్యక్రమంలో సీనియర్ మాస్టర్స్ చింటు, గణేశ్, రవి, శ్రీనివాసులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విహారయాత్రలో పాఠశాల విద్యార్థులు

అయిజ, మార్చి 9 : విహార యాత్రలో భాగంగా ఆదివారం మండలంలోని ఉప్పల జెడ్పీహెచ్‌ఎస్ ఉన్నత పాఠశాల విద్యార్థులు కర్నూల్ జిల్లాలోని బెలూన్ గుహలు, యాగంటి క్షేత్రం, మహానంది క్షేత్రాల్లో పర్యటించినట్లు ఇన్‌చార్జి హెచ్ఎం బలరాం తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు విద్యార్థుల్లో విషయ పరిజ్ఞానం, చారిత్రాక, సాంస్కృతిక, సైన్స్ పట్ల అవగాహన కల్పించేందుకు యాత్ర చేపట్టినట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు జైపాల్‌రెడ్డి, సుజాత, సుధాకర్, వీరేశ్, రామకృష్ణ, మానస, విద్యార్థులు పాల్గొన్నారు.

ఐఎన్‌టీయూసీ

రాష్ట్ర కార్యదర్శిగా ఆత్మకూర్ వాసి

అమరచింత, మార్చి 9: ఐఎన్‌టీయూసీ రాష్ట్ర కార్యదర్శిగా ఆత్మకూర్ పట్టణానికి చెందిన బోరింగ్ శ్రీనివాసును నియమించినట్లు ఆదివారం ఆయన విలేకరులతో తెలిపారు. ఐఎన్‌టీయూసీ జాతీయ అధ్యక్షుడు సంజీవరెడ్డి ఆదేశం మేరకు ఐఎన్‌టీయూసీ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్‌డీ చంద్రశేఖర్ శనివారం హైదరాబాద్‌లో ఐఎన్‌టీయూసీ రాష్ట్ర కార్యదర్శిగా నియమాక పత్రాన్ని ఆయన చేతుల మీదుగా అందజేసినట్లు చెప్పారు. ఐఎన్‌టీయూసీ బలోపేతానికి కృషిచేస్తానని శ్రీనివాసులు తెలిపారు.

చేతి గడియారాల అనుమతి లేదు

- జిల్లా ఇంటర్ విద్యాధికారి ఎర్ర అంజయ్య

జిల్లా కేంద్రానికి చేరిన గోడ గడియారాలు

వనపర్తి టౌన్, మార్చి 9 : జిల్లావ్యాప్తంగా కొనసాగుతున్న ఇంటర్ వార్షిక పరీక్షల్లో విద్యార్థులకు చేతి గడియారాలు అనుమతి లేదని జిల్లా ఇంటర్ విద్యాధికారి ఎర్ర అంజయ్య చెప్పారు. ఆదివారం జిల్లావ్యాప్తంగా అన్ని పరీక్ష కేంద్రాల్లోని ప్రతి రూమ్‌లో గడియారం ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టామని ఆయన పేర్కొన్నారు. ప్రతి అరగంటకు ఒక సారి బెల్లు కొడుతున్నప్పటికీ దానిని విద్యార్థులు సరిగ్గా గమనించకపోవడం వల్ల సమయం తెలియక విద్యార్థులు ఇబ్బందులు పడే అవకాశం ఉందని దీనిని దృష్టిలో ఉంచుకొని విద్యార్థులకు నష్టం జరుగకుండా ఉండేందుకు ఇంటర్ బోర్డు కార్యదర్శి కృష్ణ ఆదిత్య పరీక్ష హాల్‌లో గోడ గడియారాలు అమర్చాలని ఆదేశించినట్లు చెప్పారు. ఆయన ఆదేశాల మేరకు ప్రతి జిల్లాలో ఉన్న ప్రతి పరీక్ష కేంద్రాల్లోని అన్ని రూమ్‌ల్లో గోడ గడియారాలను అమర్చడం జరిగిందన్నారు. విద్యార్థులు పరీక్ష హాల్‌లో సమయానుకూలంగా నిర్ణీత సమయంలో పరీక్ష పూర్తి చేసే అవకాశం ఉంటుందని ఆయన చెప్పారు.

చిత్రపాందుతూ వ్యక్తి మృతి

మల్దకల్, మార్చి 9 : మండలంలోని అమరవాయి గ్రామానికి చెందిన నాగరాజు(43) సోమవారం ఆర్థిక ఇబ్బందులతో పురుగుమందు తాగాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం గద్వాల ఏరియా దవాఖానకు తరలించారు. పరిస్థితి మరింత విషమించడంతో కర్నూలు ప్రభుత్వ దవాఖానకు తరలించారు. చికిత్స పొందుతూ మృతి చెందినట్లు ఎస్సై నందికర్ తెలిపారు. మృతుడికి భార్య తోపాటు ఇద్దరు పిల్లలు ఉన్నారు.

చేపల వలలో చిక్కుకొని వ్యక్తి మృతి

మృతి చెందిన గిరన్న

మదనాపురం, మార్చి 9 : చేపల వలలో చిక్కుకొని వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలో చోటు చేసుకున్నది. ఎస్సై శేఖర్‌రెడ్డి కథనం మేరకు మండలంలోని రామన్‌పాడు గ్రామానికి చెందిన గిరన్న ఆదివారం తెల్లవారుజామున చేపటల వేటకు రామన్‌పాడు జలాశయానికి వెళ్లాడు. చేపలు పట్టే క్రమంలో వల కాళ్లకు చుట్టుకోవడంతో నీళ్లలో మునిగి చనిపోయాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం గిరన్న మృతదేహాన్ని వనపర్తి ప్రభుత్వ దవాఖానకు తరలించామని ఎస్సై తెలిపారు.

చేపల వేటకు వెళ్లి..

కొత్తకోట, మార్చి 9 : చేపల వేటకు వెళ్లి వ్యక్తి అదృష్య మైన ఘటన కొత్తకోట మండల పరిధిలోని మిరాసిపల్లిలో ఆదివారం చోటు చేసుకున్నది. కుటుంబ సభ్యులు, ఎస్సై ఆనంద్ కథనం మేరకు బండ నీలమ్మ ఈనెల 8వ తేదీన ఉదయం 8గంటల సమయంలో కూలి పని కోసం జనుంపల్లికి వెళ్లింది. కూలిపని పూర్తి చేసుకొని సాయంత్రం 6 గంటలకు తిరిగి ఇంటికి రాగా తన భర్త గురించి ఇంట్లో ఉన్న తన కూతురు బండ శీరీషను అడుగగా కూలి పనికని వెళ్లి మధ్యాహ్నం తిరిగి వచ్చి చేపల పట్టడానికి వెళ్తున్నానని వల తీసుకొని వెళ్లాడని తెలిపారు. చీకటి పడిన భర్త ఇంటికి రాక పోవడంతో చుట్టూ పక్కల అందరిని అడిగి, వెతకడం జరిగిందన్నారు. ఆదివారం ఉదయం మిరాసిపల్లి గ్రామానికి చెందిన జంగిడి రాజు చేపల వేటకు వెళ్లిన పాపన్న బట్టలు, చెప్పులు సాయికుంట చెరువు వద్ద ఉన్నాయని వారి కుటుంబ సభ్యులకు తెలుపగా అక్కడికి వెళ్లి నీలమ్మ అక్కడ ఉన్న బట్టలు, చెప్పులు నా భర్త పాపన్నవేనని గుర్తించారు. నీలమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని పాపన్న ఆచూకీ త్వరలోనే కనిపెడతామని, తగిన చర్యలు తీసుకుంటామని ఎస్సై తెలిపారు.

పీర్లగుట్టలో అగ్ని ప్రమాదం

వనపర్తి టౌన్, మార్చి 9 : జిల్లా కేంద్రంలోని పీర్ల గుట్టలో ఉన్న అటవీ ప్రాంతం అగ్నికి ప్రమాదం జరిగిన ఘటన ఆదివారం చోటుచేసుకున్నది. గుర్తు తెలియని వ్యక్తులు పీర్ల గుట్టకు నిప్పుపెట్టడంతో గుట్టలో ఉన్న సగ భాగం మంటలు వ్యాపించాయి చుట్టూర పేద ప్రజల గుడిసెలు ఉన్నాయి. మంటలు రావడాన్ని గమనించిన స్నేక్ సొసైటీ సభ్యులు కృష్ణసాగర్, గోపాల్‌యాదవ్ పీర్లగుట్టకు చేరుకొని మంటలను అదుపు చేశారు. దీంతో పేదవారి గుడిసెలకు ప్రమాదం తప్పింది. మంటలు వ్యాపించినప్పటికీ ఎలాంటి ఆస్తినష్టం, ప్రాణనష్టం జరుగకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు. వేసవికాలం కావడం గుట్టపై ఉన్న గడ్డి అంటుకొని మంటలు వ్యాపించాయని పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని కృష్ణసాగర్ చెప్పారు.

మంటలను అర్పుతున్న స్నేక్ సొసైటీ సభ్యులు